విద్యుత్ అధికారుల సమాచారం

మియాపూర్ ఏడీఈ హరికృష్ణ ఫోన్ నంబర్:	8712472695
మియాపూర్ మదీనాగూడ ఏఈ శ్రీనివాస్ రెడ్డి:	8712472701
ఫ్యూజ్ ఆఫ్ కాల్:	8712472718
లైన్ ఇన్‌స్పెక్టర్:	9848633104
లైన్‌మెన్ ప్రవీణ్‌కుమార్ :	9866685448
మయూరినగర్ సబ్ స్టేషన్...	
ఏఈ రవిచంద్ర :	8712472699
ఫ్యూజ్ ఆఫ్ కాల్ :	8712472716

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో కూరగాయల ధరలు కిలో రూపాయల్లో... టమాట 15, పచ్చిమిర్చి 45 , బెండ 45, కాకర 60, దొండ 40, దోస 40, ఆలు 30, చామ 60, కీర 40, బీర 60, వంకాయ 40, గోకర 60, బీన్స్ 120, బీట్‌రూట్ 40, క్యాప్సికమ్ 70, క్యాబేజీ 15, క్యారెట్ 50, చిక్కుడు 90, ఉల్లి 25(కేజీ), ములక్కాయలు (2) 10 , క్యాలీఫ్లవర్ (1) 30, సొరకాయ (కేజీ) 20, వెల్లుల్లి 150.

'మనూ'లో ఎంఏ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్‌లో ప్రవేశాలు

రాయదుర్గం: ఉర్దూ విశ్వవిద్యాలయంలోని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఎంఏ కోర్సుకు మెరిట్ ఆధారంగా ప్రవేశాలు అందుబాటులో ఉన్నాయని పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం హెడ్ డాక్టర్ సయ్యద్ నజీవుల్లా సోమవారం తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తును సమర్పించడానికి చివరి తేదీ జూన్ 4 అని ఆయన పేర్కొన్నారు. గుర్తింపు పొందిన సంస్థ/విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమానం కలిగి ఉన్న అభ్యర్థులు, 10వ/12వ/గ్రాడ్యుయేషన్ స్థాయి లేదా మనూ ఆమోదించిన ఉర్దూ బోధనా మాధ్యమంతో సమాన మైన మదర్సా కోర్సులలో ఉర్దూను ఒక సబ్జెక్టు/భాషగా లేదా మాధ్యమంగా చదివిన వారు ప్రవేశానికి అర్హులని ఆయన వివరించారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు ఫారమ్‌లు, ప్రాస్పెక్టస్‌లను యూనివర్సిటీ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

శంకుస్థాపన



శేరిలింగంపల్లి: చందానగర్ డివిజన్ తారానగర్ శ్మశానవాటికలో హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1.20 లక్ష వ్యయంతో చేపట్టనున్న షెడ్డు నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ మాట్లాడుతూ స్థానికుల షెడ్డు కావాలని అడిగారని తెలిపారు. కార్యక్రమంలో చందానగర్ డివిజన్ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, హోప్ ఫౌండేషన్ ప్రతినిధులు మారం వెంకట్, రెడ్డి ప్రవీణ్‌రెడ్డి, శాంతి భూషణ్‌రెడ్డి, మల్లేష్‌యాదవ్, ఓర్సు వెంకటేశ్వర్లు, నరేందర్ భల్లా, సందీప్ గుప్తా, శేఖర్‌రెడ్డి, సందీప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైల్వే అధికారులతో ఎంపీ సమీక్ష



రైల్వే అధికారితో మాట్లాడుతున్న ఎంపీ రఘునందన్‌రావు

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రైల్వే సమస్యలపై మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం.రఘునందన్‌రావు శనివారం ఆయన నివాసంలో రైల్వే అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లాపూర్ పరిధిలో నూతన రైల్వే టర్మినల్ ఏర్పాటు చేయాలని కోరినట్లు వివరించారు. తెల్లాపూర్ నుంచి విద్యుత్‌నగర్ కాలనీకు వెళ్లే మార్గంలో అండర్ బ్రిడ్జి వద్ద పూడికతీత కార్యక్రమంతో పాటు అదనంగా అండర్‌బ్రిడ్జిని నిర్మించాలని తెలిపినట్లు తెలిపారు. త్వరలో రైల్వే అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పర్యటిస్తామని వివరించారు.

కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి

పటాన్‌చెరు టౌన్: అసంఘటిత రంగ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఇస్నాపూర్ మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల వెల్డింగ్ కార్మికుల ట్రేడ్ యూనియన్ నూతన కార్యాలయ భవనాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...కార్మిక రంగం నేపథ్యం నుండి వచ్చిన తాను అసంఘటిత రంగ కార్మికులకు అండగా నిలుస్తానని తెలిపారు. రుద్రారం పీఏసీ చైర్మన్ పాండు, సీనియర్ నాయకులు వెంకట రెడ్డి, ఇస్నాపూర్ మాజీ సర్పంచులు శ్రీశైలం, వెంకట్‌రెడ్డి, కృష్ణ యాదవ్, గోపాల్, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.




దీప్తిశ్రీనగర్- శాంతినగర్ కాలనీకి వెళ్లే రోడ్లు ఇలా..




జేపీఎన్‌నగర్- ప్రశాంత్‌నగర్ కాలనీకి వెళ్లే రోడ్డులో కంకరతేలిన దృశ్యం

అడుగడుగునా గుంతలే..

రోడ్లు ఇలా.. రాకపోకలు ఎలా..

ప్రమాదాలు జరుగుతున్నా పట్టింపేదీ..? | వాహనాలు చెడిపోతున్నాయని వాపోతున్న ప్రజలు



ఎఫ్‌సీఐ కాలనీలో..



విశ్వేశ్వరయ్య కాలనీలో పోలీస్‌స్టేషన్ ఎదుట..



మియాపూర్: నిత్యం వేలాదిమంది రాకపోకలు సాగించే ప్రధాన, అంతర్గత రహదారులు అధ్వానంగా మారాయి. ఏడాదికాలంగా గుంతల రోడ్లు దర్శనమిస్తున్నాయి. దీంతో వాహనదారులు నిత్యం నరకం చూస్తున్నారు. రోడ్లన్నీ కంకరతేలడంతో రాకపోకల సమయంలో దుమ్ము, ధూళి వెలువడుతోంది. దీనికితోడు వాహనాలు స్కిడ్ అయ్యి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇటీవల 2 నెలల కిందట మరమ్మతులు, రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసినా ఇప్పటి వరకు పనులు ప్రారంభించలేదు.ఇటీవల మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మంజీరా రోడ్డులో ఓ ద్విచక్ర వాహనదారుడు స్కిడ్ అయ్యి కిందపడి గాయాలపాలై మృతి చెందాడు. పలుచోట్ల ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నామమాత్రపు మరమ్మతులు..

రోడ్లపై గుంత పడిన చోట చతురస్రాకారంలో కొంతమేర తవ్వి నీటిని తొలగించాలి. తేమ లేకుండా కంకరవేసి బీటీ లేదా సిమెంట్ కాంక్రీట్‌తో చదును చేయాలి. వైబ్రేటర్ లేదా మినీ రోలర్‌తో సమాంతరంగా చేయాలి. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో తూతూమంత్రంగా మరమ్మతులు చేస్తున్నారు. కొత్త రోడ్లు వేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



విశ్వేశ్వరయ్య కాలనీలో పోలీస్‌స్టేషన్ ఎదుట..

శిల్పా లే అవుట్ స్టేజ్-2 ఫ్లైఓవర్ త్వరలో ప్రారంభం

- రూ.446.13 కోట్లతో నిర్మాణం.. ఆరులేన్ల బై డైరెక్షనల్ ఫ్లైఓవర్
- ఎమ్మెల్యే గాంధీ వెల్లడి



కొండాపూర్ వైపు జరుగుతున్న ఫ్లైఓవర్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

గచ్చిబౌలి: నియోజకవర్గంలో మరో ఫ్లైఓవర్‌ను త్వరలో ప్రారంభించనున్నట్టు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ వెల్లడించారు. సోమవారం గచ్చిబౌలిలోని ఓఆర్ఆర్ జంక్షన్ నుంచి శిల్పా లేఅవుట్ స్టేజ్-2 కొండాపూర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గచ్చిబౌలి ఔటర్ రింగురోడ్డు జంక్షన్ నుంచి శిల్పా లేఔట్ కొండాపూర్ వైపు రూ.446.13 కోట్ల వ్యయంతో ఆరులేన్ల బై డైరెక్షన్ ఫ్లైఓవర్‌లో భాగంగా కొండాపూర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ పనులు పూర్తికావొచ్చాయని తెలిపారు. ఔటర్ రింగురోడ్డుకు కనెక్టివిటీని మెరుగుపర్చడమే కాకుండా గచ్చిబౌలి జంక్షన్‌లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి కార్యక్రమం (ఎస్ఆర్‌డీపీ) లో భాగంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ ఫ్లైఓవర్ పొడవు 816 మీటర్లు , వెడల్పు 24 మీటర్లతో నిర్మించారన్నారు . ఇది హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లకు మధ్య వారధిగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారులు డీఈ హరీష్, ఏఈ శివకృష్ణ ట్రాఫిక్ సీఐ సురేష్, నాయకులు గణేష్‌ముదిరాజ్, శ్రీనివాస్‌యాదవ్, జంగయ్యయాదవ్, సత్యనారాయణ, చాంద్‌పాషా, శశాంక్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

మాదాపూర్‌లో విజయ డెయిరీ స్టాల్స్ ప్రారంభం

దుర్గం చెరువు మెట్రోస్టేషన్, ఇందిరా మహిళాశక్తి బజార్‌లో ఏర్పాటు



స్టాల్స్‌ను ప్రారంభించిన చైర్మన్ అమిత్‌రెడ్డి

మాదాపూర్: రాష్ట్రవ్యాప్తంగా డెయిరీ పార్లర్‌లను ప్రారంభించి విక్రయ నెట్‌వర్క్‌ను మరింత విస్తరించేందుకు టీజీడీడీసీఎఫ్ (తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్) కృషి చేస్తుందని విజయ తెలంగాణ డెయిరీ చైర్మన్ గుత్త అమిత్‌రెడ్డి తెలిపారు.సోమవారం మాదాపూర్‌లోని దుర్గంచెరువు మెట్రోస్టేషన్, ఇందిరామహిళాశక్తి బజార్‌లో స్టాల్స్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టాల్స్‌లో పాలు, పెరుగు, నెయ్యి, వెన్న, మజ్జిగ, లస్సిలతో పాటు పాల ఆధారిత స్వీట్స్, బేవరెజెస్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో టీజీడీడీసీఎఫ్ అధికారులు, డిస్ట్రిబ్యూటర్లు పాల్గొన్నారు.

కాముని చెరువు రోడ్డుకు బస్టాప్ మార్పు

శంషాబాద్: శంషాబాద్ పట్టణంలో జఠిలమైన ట్రాఫిక్ సమస్యకు పరిష్కార దిశగా ట్రాఫిక్ పోలీసులు అడుగులు వేస్తున్నారు. ఇందులో భాగంగా పట్టణంలోని సవేరా వద్ద ఉన్న బస్టాప్‌ను కాముని చెరువు వద్దకు మార్చుచేయడానికి ఏర్పాట్లు చేశారు. 'సాక్షి' దినపత్రికలో గత సోమవారం వచ్చిన 'శంషాబాద్‌లో ట్రాఫికర్' అనే శీర్షికన ప్రచురితమైన కథనంతో కదిలిన ట్రాఫిక్ పోలీసులు రాజేంద్రనగర్ ఆర్టీసీ అధికారులతో చర్చించారు. ప్రధానంగా సవేరా వద్ద ఉన్న మలుపు వద్దే బస్సులు పెద్ద ఎత్తున నిలిచిపోవడంతో పాతపోలిస్‌స్టేషన్ వైపు నుంచి వచ్చే వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోతున్నాయి. దీంతో తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. ట్రాఫిక్ సీఐ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మరోసారి రాజేంద్రనగర్ ఆర్టీసీ అధికారులతో కలిసి ట్రాఫిక్ సమస్యను పరిశీలించారు. మంగళవారం నుంచి సవేరా వద్ద ఆగుతున్న బస్సులు ఇకపై కాముని చెరువు రోడ్డు వద్ద ఆగుతాయని ఇన్‌స్పెక్టర్ ప్రమోద్‌కుమార్ వెల్లడించారు.ఈ విషయాన్ని ప్రయాణికులు గమనించాలని వారు ఈ సందర్భంగా సూచించారు.

వందరోజుల ప్రణాళికను విజయవంతం చేయాలి

శంషాబాద్: శంషాబాద్‌ను స్వచ్ఛమైన.. పరిశుభ్రమైన పట్టణంగా మార్చుకునేందుకు ప్రభుత్వం నిర్ణయించిన వంద రోజుల ప్రణాళికను విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ సూచించారు. శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ బి. సుమన్‌రావు అధ్యక్షతన మండలి భవనంలో ఏర్పాటు చేసిన ప్రతిజ్ఞా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. వంద రోజుల ప్రణాళికలో పరిశుభ్రత, పచ్చదనం, కాలుష్య నివారణ, ప్లాస్టిక్ నిషేధం వంటి ఎన్నో కార్యక్రమాలు ఉన్నాయన్నారు. అందరూ భాగస్వాములై విజయవంతం చేయాల్సిన అవసరముందన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అన్ని పథకాలను అందజేస్తుందన్నారు. పర్యావరణహితంగా వ్యవహరించిన వాటర్‌మెన్ నాగేష్‌ను సన్మానించారు.

సెల్‌ఫోన్ల దొంగ అరెస్ట్

మియాపూర్: తెల్లవారు జామున ఇళ్లల్లోకి చొరబడి సెల్‌ఫోన్లు ఎత్తుకెళుతున్న వ్యక్తిని మియాపూర్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. డీఐ రమేష్ నాయుడు తెలిపిన వివరాల ప్రకారం...కర్ణాటక రాష్ట్రం బీదర్ జిల్లాకు చెందిన బోడిగి శ్రీకాంత్(32)మియాపూర్ న్యూ హఫీజ్‌పేట్ ప్రేమ్‌నగర్ కాలనీలో ఉంటూ కూలి పనులకు వెళ్తున్నాడు. జల్సాలకు అలవాటుపడడంతో వచ్చిన డబ్బులు చాలక ఇళ్లల్లో దొంగతనాలు చేయడం ప్రారంభించాడు.ఈ క్రమంలో మియాపూర్ న్యూ హఫీజ్‌పేట్ మార్తాండ నగర్ కాలనీకి చెందిన గజేంద్రసింగ్ తన మొబైల్ ఫోన్ పోయిందని ఆదివారం మియాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో మియాపూర్ పోలీసులు ఆల్విన్ క్రాస్ రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా అటువైపు వచ్చిన బోడిగి శ్రీకాంత్‌ను అనుమానించి అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాడు. దీంతో మియాపూర్ పోలీసులు శ్రీకాంత్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. అతని వద్దనుండి ఒక ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్ స్టేషన్లలో పది కేసులు నమోదైనట్లు తెలిపారు.

'జావా' జోష్..

సాక్షి, సిటీబ్యూరో: జావా, యెజ్డి బైక్స్‌కు జంట నగరాల్లో యువత అభిమానులుగా ఉన్నారని ఆ బైక్స్‌ను సిటీలో మార్కెట్ చేస్తున్న క్లాసిక్ లెజెండ్స్ సిబిఒ శరద్ అగర్వాల్ తెలిపారు. పటాన్‌చెరులో కొత్త షోరూమ్ ఏర్పాటు సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ నగరంతో తమ ఐకానిక్ బైక్స్ అనుబంధం దశాబ్దాల నాటిదని, ప్రస్తుత సిటీ యూత్ కూడా జావా బైక్స్‌పై ఇష్టాన్ని చూపిస్తున్నారన్నారు. తమ కొత్త షోరూమ్ పూర్తి బిఎస్ఎ బైక్స్ శ్రేణిని ప్రదర్శిస్తుందన్నారు.

పరారీలో ఉన్న నిందితులు అరెస్ట్

ఇద్దరు మైనర్లు కావడంతో హోమ్‌కు తరలింపు

మాదాపూర్: స్నేహితులతో కలసి మద్యం సేవిస్తున్న జయంత్‌గౌడ్‌ను గుర్తుతెలియని ముగ్గురు వ్యక్తులు పొడిచి పారిపోయిన విషయం తెలిసిందే. కేసు దర్యాప్తులో భాగంగా పరారీలో ఉన్న వారిని మాదాపూర్ పోలీసులు సోమవారం అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు మైనర్లు, నేరస్తుడు ఈశ్వర్ సింగ్ ఎర్రగడ్డకు చెందిన వాడిగా గుర్తించారు. ఈశ్వర్‌సింగ్‌ను రిమాండ్‌కు తరలించి, మైనర్లును హోమ్‌కి పంపినట్టు మాదాపూర్ పోలీసులు తెలిపారు.

రైతులకు వరి విత్తనాల కిట్‌ల పంపిణీ

శంషాబాద్ రూరల్: 'గ్రామ గ్రామానికి వ్యవసాయ విశ్వ విద్యాలయం నాణ్యమైన విత్తన పంపిణీ' కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని రైతులకు ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ విత్తనాల కిట్‌లను అందజేశారు. మండల వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద కేఎస్ఎం 1638 వరి రకం విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు. రైతులు నాణ్యమైన విత్తనాల సాగుతో అధిక దిగుబడి పొందవచ్చిని ఎమ్మెల్యే సూచించారు. రైతులు పండించిన తర్వాత వీటిని గ్రామాల్లోని మిగతా రైతులకు విత్తనం కోసం ఇవ్వాలన్నారు. మండలంలోని 19 గ్రామాలకు ముగ్గురు రైతుల చొప్పున వరి విత్తనాల కిట్లను పంపిణీ చేయనున్నట్లు మండల వ్యవసాయ ధికారి శ్వేత తెలిపారు. ఒక్కో రైతుకు పది కిలోల వరి విత్తనాలు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి ఏడీ కవిత, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి మండల పరిధిలో మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహశీల్దార్ కె. వెంకారెడ్డి తెలిపారు. రోజూ ఉదయం 10 గంటల నుంచి ఆయా కేంద్రాల్లో ఈ సదస్సులు నిర్వహిస్తారు. ఈ సదస్సుల్లో భూములకు సంబంధించిన సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తేవచ్చు.

- మంగళవారం గోలిదొడ్డిలోని కార్పొరేటర్ ఆఫీస్‌లో గోపన్‌పల్లి, నల్లగండ్ల, నానక్‌రాంగూడ విలేజ్‌లకు, కాకతీయ హిల్స్‌లోని మాదాపూర్ వార్డు ఆఫీస్‌లో గుట్టలబేగం పేట్, ఇజ్జత్‌నగర్, ఖానామెట్, గఫూర్‌నగర్, మాదాపూర్ విలేజ్‌లకు నిర్వహిస్తారు.
- 4వ తేదీ రాయదుర్గంలోని వార్డు ఆఫీస్‌లో రాయదర్గ ఖల్సా, రాయదర్గ నవ కల్సా, రాయదర్గ పాన్‌మక్తా, రాయదర్గ పైగా, ఖాజాగూడ విలేజ్‌లకు, మయూరినగర్‌లోని మియాపూర్ వార్డు ఆఫీస్‌లో మియాపూర్, రామన్న గూడ, మక్తా మహబూబ్‌పేట్ విలేజ్‌ల సదస్సులు నిర్వహిస్తారు.
- 5వ తేదీన అంజయ్యనగర్‌లోని వార్డు ఆఫీస్‌లో శేరిలింగంపల్లి, కొండాపూర్, గచ్చిబౌలి, కంచ గచ్చిబౌలి విలేజ్‌లకు, చందానగర్ గౌతమీ నగర్‌లోని వార్డు ఆఫీస్‌లో తారానగర్, చందానగర్‌ల సదస్సులు నిర్వహిస్తారు.
- 6వ తేదీ హఫీజ్‌పేట్ వార్డు ఆఫీస్‌లో హఫీజ్‌పేట్, కొత్తగూడ, మదీనాగూడ విలేజ్‌ల సదస్సులు నిర్వహిస్తారు.

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన గురుకుల విద్యార్థులు

రాయదుర్గం: జేఈఈ అడ్వాన్స్‌డ్-2025లో గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల బాలికలు సత్తా చాటారు. ప్రిన్సిపల్ కల్పన తెలిపిన వివరాల ప్రకారం జేఈఈ పరీక్షకు 60 మంది విద్యార్థినులు హాజరవగా అందులో ఎన్ఐటీలో 20 మంది, ఐఐటీల్లో 12 మంది విద్యార్థినులకు సీట్లు వస్తాయని చెప్పారు. సమష్టి కృషితోనే సాధ్యమైందని ఆమె వివరించారు.



అమృత 1156 ర్యాంకు



నిహారిక 1,249 ర్యాంకు

గురుకుల బాలురు కళాశాల టాపర్‌గా అశోక్ 82వ ర్యాంకు

జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో గురుకుల బాలురు సత్తా చాటారు. కళాశాల ప్రిన్సిపల్ అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం 21 మంది విద్యార్థులు డైరెక్టు ర్యాంకులు, సాధించగా మరో 19 మంది విద్యార్థులు ప్రిపరేటరీ ర్యాంకులు సాధించారు. కళాశాల టాపర్‌గా అశోక్ 82వ ర్యాంకు సాధించాడు.



తేజస్విని 1,778 ర్యాంకు



మానస 2,207 ర్యాంకు



స్ఫూర్తి 2,270 ర్యాంకు



అశోక్ 82వ ర్యాంకు



రాజశేఖర్ 160 ర్యాంకు



శివమణి 1,150 ర్యాంకు



శ్రీనివాస్ 1,356 ర్యాంకు



విజ్వల్ సింహ 1,632 ర్యాంకు



పవన్‌దీప్ 1,776 ర్యాంకు



భానుతేజ 1,995 ర్యాంకు

ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం

శేరిలింగంపల్లి జోన్ బృందం: తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. జీహెచ్ఎంసీ శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని కొండాపూర్, గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్లు, చందానగర్ సర్కిల్ పరిధిలోని మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్, మాదాపూర్ డివిజన్ల పరిధిలోని ప్రభుత్వ కార్యాలయాల వద్ద పతాకావిష్కరణ చేశారు. జీహెచ్ఎంసీ వెస్ట్‌జోన్, జంట సర్కిళ్ల కార్యాలయాలు, పోలీస్, ట్రాఫిక్‌స్టేషన్ల వద్ద, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద జెండా ఎగురవేశారు.



మియాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు



శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో.. జోనల్ కమిషనర్ హేమంత్, కార్పొరేటర్లు



శేరిలింగంపల్లి డివిజన్ కార్యాలయం వద్ద .. కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్



పటాన్‌చెరు జీహెచ్ఎంసీ కార్యాలయంలో.. ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి, కార్పొరేటర్